క్లుప్తంగా

108,102 సేవలపై అవగాహన



పాలకుర్తి టౌన్: ఆశ కార్యకర్తలు 108,102 సేవలపై అవగాహన కలిగి ఉండాలని జీహెచ్‌ఎస్ ఈఎంఆర్‌ఐ మేనేజర్ మండ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆశడే సందర్భంగా 108, 102 అంబులెన్స్, 1962 హెల్త్‌లైన్ సేవలపై అవగాహన కల్పించారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకునేలా ఆశకార్యకర్తలు చూడాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ గాయత్రి, 108 ఈఎంటీ జీ.అజయ్‌కుమార్, పైలట్ శ్రీనివాస్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక డంప్ సీజ్

రఘునాథపల్లి: మండలంలోని నిడిగొండలో ఎలాంటి అనుమతులు లేకుండా నిల్వ చేసిన ఇసుక డంప్‌ను మంగళవారం సీజ్ చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు నిడిగొండ శివారులో లింగాల సతీష్‌రెడ్డి వ్యవసాయ భూమిలో గుర్తు తెలియని వ్యక్తులు నిల్వ చేసిన ఇసుక డంప్‌ను సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై నరేష్, ఆర్‌ఐ శరత్‌చంద్రలు కలిసి గుర్తించారు. 08 టిప్పర్లు గల ఇసుక డంప్‌ను సీజ్ చేశారు. అనుమతులు లేకుండా ఇసుక తరలించినా, నిల్వ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ, ఎస్సైలు హెచ్చరించారు.

ఉద్యోగులను చులకన చేసేలా మాట్లాడడం సరికాదు

టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్

పాలకుర్తి టౌన్: సీఎం ఉద్యోగులను చులకన చేసేలా మాట్లాడడం సరి కాదని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు న్యాయంగా రావలసిన డీఏలు ప్రకటించాలని, దాచుకున్న జీపీఎఫ్, జీఎల్ఐసీ నగదును అవసరాలకు ఇవ్వాలని మాత్రమే అడుగుతున్నారని అన్నారు. పదవి విరణమణ చేసిన ఉద్యోగులు వారికి రావలసిన నగదు ప్రయోజనాల కోసం 16 మాసాలుగా ఎదురు చూస్తున్నారని అన్నారు. సీఎం ఇప్పుడు మాటా మార్చి ప్రజల్లో ఉద్యోగులను చులకన చేయడం విచారకరం అన్నారు. ఆడిట్ కన్వీనర్ శేషగిరిరావు పాల్గొన్నారు.

'అభివృద్ధి పేరిట పేదలకు అన్యాయం చేయొద్దు'

దేవరుప్పుల: గత ప్రభుత్వాలు కనీస కూడు కల్పన కోసం నిరుపేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ పట్టాదారులకు అభివృద్ధి పేరిట అన్యాయం చేయొద్దని వామపక్ష, ప్రజాసంఘాల నేతలు మండిపడ్డారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చిన్నమడూరు శివారు భూనిర్వాసిత రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది సాదిక్ అలీ, సీపీఎం జిల్లా నాయకులు సింగారపు రమేష్, జస్టిస్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా జిల్లా ఇన్‌చార్జ్ కన్నారపు పరుశరాములు మాట్లాడారు. పేదలకు చెందిన భూమిలో 132 విద్యుత్ సబ్‌స్టేషన్ పేరిట భూములు లాక్కోవడం తగదన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ ఆడెపు అండాలుకు అందజేశారు. ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈరెంటి విజయ్‌కుమార్, సీపీఎం మండల కార్యదర్శి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి



బచ్చన్నపేట: రైతులు అగ్రిస్టాక్ ఫార్మర్ రిజిస్ట్రీలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఇన్‌చార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు వసంతసుగుణ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో విస్తరణ అధికారులు రైతు పేర్ల నమోదు చేస్తారని అక్కడ నమోదు చేయించుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి విద్యాకర్‌రెడ్డి, విస్తరణ అధికారులు భాగ్యలక్ష్మి, రాజు, విఘ్నేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

జనగామ రూరల్: కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఓ గోపిరామ్



లింగాలఘణపురం: పిడుగు పాటుకు మృతి చెందిన పాడి ఆవు



జఫర్‌గఢ్: వడ్డెగూడెంలో వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఆరబోస్తున్న మహిళా రైతు



గాలివాన బీభత్సం

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా సోమవారం రాత్రి కురిసిన గాలివాన బీభత్సం సృష్టించింది. మహిళా సంఘాల, పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు కేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది. ఈదురు గాలులకు చెట్లు విరిగి పడటంతో పలు గ్రామాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. మామిడితోటల్లోని కాయలు రాలి రైతులు తీవ్రంగా నష్టపోయారు. జనగామ మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆర్డీఓ గోపిరామ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ తదితరులు పరిశీలించి ధాన్యాన్ని త్వరగా లిఫ్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు. కాగా, జీడికల్‌లో పిడుగుపాటుతో కొండబోయిన మల్లయ్యకు చెదిన పాడి ఆవు మృతి చెందింది. సుమారు రూ.80వేల విలువైన పాడి ఆవు మృతి చెందడంతో రైతు మల్లయ్య లబోదిబోమంటున్నాడు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని రైతు వేడుకుంటున్నాడు. పాలకుర్తి మండలం విసూన్నరుకు చెందిన అడ్డూరి భూపాల్‌రావు, పాలకుర్తికి చెందన వర్రె వెంకన్న 80 ఎకరాల తోటలోని మామిడి కాయలు నేలమట్టమయ్యాయని ఉద్యానవనశాఖ అధికారి ధీరజ్ తెలిపారు. పాలకుర్తిలో రాపర్తి లక్ష్మి ఇంటి పై కప్పు రేకులు కొట్టుకుపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణసాయం కింద నిత్యావసర సరుకులు అందజేశారు. ఈదురు గాలులతో కూడిన వర్షానికి కొడకండ్ల మండలంలోని చుట్టుపక్కల తండాల్లో విద్యుత్ సరఫరా ఉండగా మండల కేంద్రం మాత్రం అందకారంలో ఉంది. స్థానిక విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తుండటం వల్లనే విద్యుత్ సరఫరా నిల్చిపోయి తరుచుగా ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈదురుగాలులతో కూడిన అకాలవర్షంతో స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ పరిధిలో మొత్తం 25 విద్యుత్ పోళ్లు విరిగినట్లు ఎన్పీడీసీఎల్ డీఈ రాంబాబు తెలిపారు.




స్టేషన్‌ఘన్‌పూర్: ఇప్పగూడెం ఐకేపీ కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం చూపిస్తున్న రైతులు



తరిగొప్పుల: వర్షానికి కొట్టుకుపోయిన అబ్దుల్ నాగారంలో ఐకేపీ సెంటర్‌లో ఆరబోసిన ధాన్యం



తరిగొప్పుల: తడిసిన ధాన్యం బస్తాలను తిప్పి పెడుతున్న రైతు



నర్మెట: హన్మంతాపురంలో..



నర్మెట: ప్రధాన రహదారిపై విరిగిన చెట్లు



పాలకుర్తి టౌన్: నేలరాలిన మామిడికాయలతో రైతు భూపాల్‌రావు



బచ్చన్నపేటలో కొట్టుకుపోయిన ధాన్యం



చిల్పూరు: ఎగిరిపోయిన వాటర్‌ప్లాంట్‌పై రేకులు



పాలకుర్తి టౌన్: వర్షానికి తడిసిన ధాన్యం



రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్ కొనుగోలు కేంద్రంలో కొట్టుకు పోయిన ధాన్యాన్ని చూపుతున్న రైతు

రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం వావిలాల గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు, లోడు చేయడం ఆలస్యం అవుతుందని, వాహనాలు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, ఎమ్మెల్యే.. కలెక్టర్ రిజ్వానాబాషాతో ఫోన్‌లో మాట్లాడి రైతులకు సమస్య లేకుండా చూడాలని కోరారు. ధాన్యం తడవకుండా రైతులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, రైతులు ఉన్నారు.



ఫోన్‌లో కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తండాను ప్రత్యేక జీపీగా చేయండి

మండలంలోని అయ్యంగారిపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న తండాను ప్రత్యేక పంచాయతీగా చేయాలని తండా వాసులు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని కోరారు. బుధవారం వారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమెను కలిసి తండాను జీపీగా మార్చాలని కోరి ఆమె సన్మానించారు.

పాలకుర్తి బస్టాండ్ అభివృద్ధికి కృషి

పాలకుర్తి టౌన్: ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అనారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి బస్టాండ్ పరిసరాలు పరిశీలించారు. అనంతరం బస్టాండ్‌లో ప్రయాణికులు తాగునీరు, సీసీ కెమెరా, బస్టాండ్ కాంపౌండ్‌వాల్ నిర్మించాలని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బస్టాండ్‌లో తగిన సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సై లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, ఆర్టీసీ అధికారులు, ప్రయాణికులు ఉన్నారు.

దైవారాధనతోనే మానసిక ప్రశాంతత

కొడకండ్ల: దైవారాధనతోనే ప్రతి ఒక్కరిలో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో రేణుకా ఎల్లమ్మ, చెరువుముందు తండాలో దుర్గామాత ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని పూజలు నిర్వహించారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా..

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట: కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఘట్‌కేసర్‌లో మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడుతూ సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తానన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, రైతు బంధు సమితి జిల్లా మాజీ కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు.



నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి



సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ మల్లికార్జున్‌రావు

- డీఎంహెచ్‌ఓ మల్లికార్జున్‌రావు

జఫర్‌గఢ్: సీజనల్ వ్యాధులపై వైద్యులు, వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. అనంతరం ఆస్పత్రిలో నిర్వహించిన ఆశ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. వేసవిలో ఎండల తీవ్రత వల్ల వచ్చే వ్యాధులపై ప్రజలకు ఎప్పటికప్పుడు తగు సూచనలు చేస్తూ అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి హామీ కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రేణుకా ఎల్లమ్మ బోనాలు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని రఘునాథపల్లిలో కొనసాగుతున్న గ్రామ దేవతల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గౌడ కులస్తులు రేణుక ఎల్లమ్మ తల్లికి అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాలు చేశారు. ఇంటింటి నుంచి మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా డప్పు చప్పుళ్లతో శివసత్తుల పూనకాలతో ఆలయానికి చేరుకుని బోనాలు సమర్పించారు. పాడి పంటలతో చల్లంగా ఉండాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో గౌడ పెద్దలు దుబ్బాక నాగేష్, వై కుమార్‌గౌడ్, మల్కపురం లక్ష్మయ్యగౌడ్, కోళ్ల రవిగౌడ్, ఎర్రోళ్ల చిన్నయాదగిరి, కోళ్ల శ్రీను, దుబ్బాక హరీష్, మల్కపురం శ్రీకాంత్, దుబ్బాక అన్వేష్, రంగు రాజు, పూజరి రాజు, చెరుకు నర్సిహులు, తాళ్లపల్లి ప్రభాకర్, మహేందర్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో వెళ్తున్న మహిళలు

వైభవంగా కల్యాణం..

రేణుకా ఎల్లమ్మ, జమదగ్ని కల్యాణం వైభవంగా నిర్వహించారు. రాత్రి రేణుకా ఎల్లమ్మతల్లికి ఊరుమ్మడిగా డప్పుచప్పుళ్ల మధ్య మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని బోనాలు సమర్పించారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఏ ఇంట చూసినా బంధువులతో సందడి నెలకొంది.

'ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో పేదలకు అన్యాయం'

రఘునాథపల్లి: మండలంలోని మేకలగట్టులో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో నిరుపేదలకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ స్థానికులు మంగళవారం ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు పేదలను గుర్తించకుండా వారికి అనుగుణంగా ఉన్న వారితో జాబితా తయారు చేసి నిరుపేదలను విస్మరించారన్నారు. జాబితాపై వెంటనే విచారణ చేపట్టి అనర్హులను తొలగించి అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించాలని ఎంపీడీఓకు విజ్ఞప్తి చేశారు. ముక్క నరేందర్, జలగం మణెమ్మ, ఎం వసంత, నర్సింగరావు, ప్రభాకర్, మధు, రాజశేఖర్, కృష్ణ తదితరులు ఉన్నారు.



ఎంపీడీఓకు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు



గుడిసె ఎదుట కుటుంబసభ్యులతో రాజు

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి

చిల్పూరు: తనకు గుంట భూమి, కనీసం ఇల్లుకూడా లేదు.. అయినా తన పేరును ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జాబితాలో ఎక్కించలేదు.. పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి ఇల్లు మంజూరు చేయాలని బాధితుడు టేకులపల్లి రాజు కోరాడు. శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన రాజుకు భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. ప్రింటింగ్ ప్రెస్‌లో దినసరి కూలీగా పనిచేస్తున్న ఇతనికి గ్రామంలో పక్కా ఇల్లు లేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు వస్తుందని ఆశిస్తే తాను బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తనని తనకు మంజూరు చేయడం లేదని వాపోయాడు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నాడు.

విచారణ జరిపించాలి

నర్మెట: వెల్దండ గ్రామంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పంపకంలో జరిగిన అవకతవకలపై సీబీసీఐడీ చేత విచారణ జరిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం మాట్లాడుతూ వెల్దండలో బీఆర్ఎస్ నాయకులు 50 డబుల్ బెడ్రూం ఇళ్లను నిబంధనలను తుంగలో తొక్కి పంపిణీ చేశారని, దీనిపై విచారణ జరిపించాలని కోరారు. హైకోర్టులో పలువురు లబ్ధిదారులు కేసును కూడా వేశారని తెలిపారు. నర్సింహులు, ధర్మబిక్షం, భాను, సురేష్, కొంరయ్య, కొమురమ్మ, అనిత పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై..

జనగామ రూరల్: అనర్హులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లపై విచారణ చేపట్టి పేదవారికి న్యాయం చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు ధర్మభిక్షం అన్నారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అడవికేశవాపూర్ గ్రామంలో భూమి, ఇల్లు లేని నిరుపేదలకు కాకుండా 20 ఎకరాల భూమి ఉన్న వారికి మంజూరు చేయడం సరికాదన్నారు. గ్రామంలో విచారణ చేపట్టి అర్హులకు అందించాలని డిమాండ్ చేశారు. ఆర్య, యాకుబ్, సురేష్, మహేందర్ ఉన్నారు.

వినతి పత్రం అందజేత

లింగాలఘణపురం: రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని మండలంలోని నెల్లుట్లలో బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల స్పెషల్ ఆఫీసర్ రఘురామకృష్ణ, కార్యదర్శి శ్రీనివాసురెడ్డికి వినతి పత్రం అందజేశారు.

డీఈఓను కలిసిన నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన భోజన్నను కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం జిల్లా నాయకులు గోరంట్ల యాదగిరి, రాష్ట్ర బాధ్యుడు నరేష్ మంగళవారం జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సమగ్ర శిక్షలోపనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించాలని వారు కోరారు.

పరామర్శ

బచ్చన్నపేట: నీలిమా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పలువురిని మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీలిమా ఆస్పత్రిలో పేదలకు ఉచిత చికిత్స అందిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సేవలు మరచిపోలేనివని అన్నారు. నాయకులు ఇర్రి రమణారెడ్డి, కల్లూరి అనిల్‌రెడ్డి, పూర్ణచందర్, ఎమ్మెల్యే సతీమణి నీలిమ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'తప్పుడు ఆరోపణలు మానుకోవాలి'

జఫర్‌గఢ్: స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే రాజయ్య చేస్తున్న తప్పుడు ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య, సింగిల్ విండో చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, నాయకులు భిక్షపతి, రాజేష్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే శ్రీహరి రూ.800 కోట్ల నిధులు తీసుకొచ్చి పనులు చేయిస్తుంటే ఎలాంటి అభివృద్ధి చేయడం లేదని పదేపదే రాజయ్య ఆరోపించడం సిగ్గుచేటన్నారు. మోహన్‌రావు, కృష్ణమూర్తి, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వలసదారులను వెనక్కి పంపించండి

బచ్చన్నపేట: రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ రోహింగ్యా వలసదారులను వెంటనే వెనక్కి పంపించాలని బీజేపీ మండల అధ్యక్షుడు బంగారు మహేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రకాశ్‌రావుకు వినతి పత్రాన్ని అందించారు. జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, నాయకులు దొంతుల చెంద్రమౌళి, బేజాడి సిద్దులు, శీలంకోటి రాజు, శ్రీకాంత్‌రెడి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నియామకం

రఘునాథపల్లి/బచ్చన్నపేట/నర్మెట/చిల్పూరు/దేవరుప్పుల: రఘునాథపల్లి మండలంలోని మండలగూడెం గ్రామానికి చెందిన పుప్పాల వేణుకుమార్, బచ్చన్నపేట మండలం నాగిరెడ్డికి చెందిన బంగారు మహేందర్, నర్మెటకు చెందిన ధరావత్ రాజునాయక్, చిల్పూరు మండలం నష్కల్‌కు చెందిన గంటె ఉపేందర్, దేవరుప్పుల మండలంలోని సీతారాంపురానికి చెందిన బస్వ భాస్కర్‌లు ఆయా మండలాల బీజేపీ అధ్యక్షులుగా మంగళవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అధ్యక్షులుగా అవకాశం కల్పించిన జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీని మరింత బలోపేతనం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

విద్యార్థికి సన్మానం

చిల్పూరు: మల్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఊరడి సింధు టెన్త్ వార్షిక పరీక్ష ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచింది. దీంతో మంగళవారం సింధును పాఠశాల ఆవరణలో హెచ్ఎం శాగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం సన్మానించింది.

'అభివృద్ధిలో ఎర్రబెల్లిది చెరగని ముద్ర'

పాలకుర్తి టౌన్: పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ది చెరగని ముద్ర అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

సమస్యలు పరిష్కరించాలి

జఫర్‌గఢ్: తమ్మడపల్లి (జి) గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం నాయకులు కోరారు. ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు.

చర్య తీసుకోవాలి

చిల్పూరు: సోషల్ మీడియాలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పీఏ రాకేష్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ ఎన్నకూస కుమార్ అధికారులను కోరారు. వెంకటాద్రిపేట గ్రామంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలు సోషల్‌మీడియాలో చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని హెచ్చరించారు. మాజీ సర్పంచ్ చల్లా రాజమహేందర్‌రెడ్డి, పవన్, కనకం మధు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగాలి

కొడకండ్ల: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులు ముందుకు సాగుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్ కోరారు. మంగళవారం ఏడునూతుల, నర్సింగాపురం గ్రామాల్లో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాకేష్‌యాదవ్, నాయకులు రమేష్, సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నిక

పాలకుర్తి టౌన్: గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మొక్క దీన్‌దయాల్ అంత్యోదయ యోజన-జాతీయ గ్రామీణ జీవోనపాధి మిషన్(ఎన్వీఈపీ)పథకం పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, స్టేషన్‌ఘన్‌పూర్ మండలాల నుంచి బ్లాక్ రిసోర్స్ సెంటర్ అధ్యక్షురాలిగా చెన్నూరు గ్రామానికి చెందిన గునిగంటి భాగ్యలక్ష్మి, కార్యదర్శిగా పి.మమత(దేవరప్పుల), కోశాధికారిగా డి.సుజాత (కొడకండ్ల) ఎంపికయ్యారు. మంగళవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో జరిగిన సమావేశంలో బీఆర్‌సీ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ పథకం ద్వారా రూ.3 కోట్లు మహిళా సంఘాలకు జీవనోపాధి పథకాలు అమలు, రుణాలు, శిక్షణ ఇస్తారని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఏఓ ఏపీఎం నరేందర్, సీసీలు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అన్నదానం

జనగామ రూరల్: పట్టణంలోని వర్దన్ ఆశ్రమంలో పట్టణానికి చెందిన ఇట్టబోయిన సాయి చరణ్ పుట్టిన రోజు సందర్భంగా తల్లిదండ్రులు శ్రీనివాస్-సువర్ణ మంగళవారం అన్నదానం, ఆర్థిక సాయం అందజేచేశారు. కుమారుడి జ్ఞాపకార్థం పేదలకు సాయం చేయడంతో సంతృప్తి లభిస్తుందని తెలిపారు.